క్లుప్తంగా

మణిపాత్రునికి ఎక్స్‌లెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న మణిపాత్రుని నాగేశ్వరరావు

ఎచ్చెర్ల: ముద్దాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, మ్యూజిక్ డైరెక్టర్ మణిపాత్రుని నాగేశ్వరరావుకు బెస్ట్ ఎక్స్‌లెన్స్– 2023 అవార్డు దక్కింది. ఉపాధ్యాయుడిని స్వాతి ఆర్ట్స్ క్రియేషన్స్ జి.ఆర్ స్టూడియోస్ (హైదరాబాద్) సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలుగు సినీ స్టీల్ ఫొటోగ్రాఫర్ గిరిరాజు హైదరాబాద్‌లో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సినీ కెమెరామెన్ దుర్గ, ప్రముఖ సోషల్ నెట్‌వర్క్ చానల్స్ అధినేత్రిలు, నటీమణులు లక్కీ, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. ఇది తనకు 937వ సన్మానమని నాగేశ్వరరావు తెలిపారు. చిత్ర నిర్మాతలు మాసా సాయికృష్ణ, మరపల్లి సతీష్‌పట్నాయక్, ఎస్ఎస్ రచయిత, దర్శకులు ఎస్ఎస్ పట్నాయక్, ఎడిటర్ కంబాల శ్రీనివాసులు అభినందించారు.

చల్లపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు



పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

గార: చల్లపేట విద్యుత్ ఉప కేంద్రంలో రెండో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో పలు ప్రదేశాలకు వెళ్లే విద్యుత్ కండక్టర్లకు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ అధికారులు భైరాగినాయుడు, జేఈ పవన్‌కుమార్‌లు పర్యవేక్షణలో ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు పనులు జరిగాయి. ఇక్కడ ఇప్పటికే ఒక పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండగా, వేసవిలో అదనపు లోడ్‌ను దృష్టిలో పెట్టుకుని మరొక దానిని ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినందున సహకరించిన వినియోగదారులకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన



మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని వెలుగు ఏపీ రవికుమార్ తెలిపారు. ఎచ్చెర్లలో ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం అవగాహన కల్పించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటరు విధులు, బాధ్యతలపై నినాదాలు చేస్తూ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామ్మూర్తి, మహిళలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సింగుపురంలో చేయూత సంబరాలు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని సింగుపురంలో శనివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, లబ్ధిదారులంతా పాల్గొనాలని కోరారు.

గురుకుల ప్రవేశ పరీక్ష రేపు

ఎచ్చెర్ల క్యాంపస్: దుప్పలవలస బాలురు, ఎచ్చెర్ల బాలికల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు/జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి ఈ నెల 10వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాళ్లు దువ్వాడ దేవేంద్రరావు, బి.లక్ష్మి శుక్రవారం తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు ఇంటర్మీడియెట్ ప్రవేశ పరీక్షలు ఉంటాయన్నారు. ఇప్పటికే హాల్ టికెట్లు జారీ ప్రారంభమైందన్నారు. కేటాయించిన పరీక్ష కేంద్రాలకు గంట ముందుగా విద్యార్థులు చేరుకోవాలన్నారు. విద్యార్థులు తమ ఆధార్ కార్డు, నలుపు, నీలం ఇంకు పెన్నులు, ప్లాంక్‌తో హాజరుకావాలన్నారు. ప్రవేశ పరీక్ష ర్యాంక్ ఆధారంగా ఎంచుకున్న గురుకులాల్లో విద్యార్థులకు ప్రవేశాలు లభిస్తాయన్నారు.

10న రక్తదాన శిబిరం

శ్రీకాకుళం న్యూకాలనీ : పీఎన్ కాలనీలోని న్యూ సెంట్రల్ స్కూల్‌లో ఈ నెల 10న ఉదయం 9 గంటల నుంచి మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు డైరెక్టర్ పి.శ్రీకాంత్, ప్రిన్సిపాల్ బి.మల్లేశ్వరరావు తెలిపారు. ఎన్‌సీసీ ఎస్ పాఠశాల జూనియర్ రెడ్‌క్రాస్ యూనిట్, ఇండియన్ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. యువతీ, యువకులు, పూర్వ విద్యార్థులు, ఔత్సాహికులు పెద్ద ఎత్తున హాజరై రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

శివోహం..!

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమోగాయి. వేకువజామునుంచే భక్తులు శివయ్య దర్శనం కోసం బారులు తీరారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి నెలకొంది. శివ భక్తులు విశేష పూజలు నిర్వహించారు. మహిళలు జాగారం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం కల్చరల్: ఉమారుద్రకోటేశ్వరునికి తొలిపూజ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, ఈఓ సుకన్య



శ్రీకాకుళం కల్చరల్: విజయగణపతికి ప్రత్యేక అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలో శివకామేశ్వరస్వామికి అభిషేకాలు



శ్రీకాకుళం కల్చరల్: కొన్నావీధి భీమేశ్వరునికి అభిషేకాలు



శ్రీకాకుళం కల్చరల్: పెద్దతల్లి ఆలయం వద్ద పూజల్లో పాల్గొన్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం కల్చరల్: భీమేశ్వరుని ఆలయం వద్ద క్యూలో భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: అరసవల్లి సత్యసాయి మందిరంలో శతరుద్రీయం



శ్రీకాకుళం కల్చరల్: ఓంశాంతి ఆధ్వర్యంలో కేదారేశ్వరుని దర్శనం



గార: శిమ్మపేట శివాలయం వద్ద బారులుతీరిన భక్తులు



కుంచాలకురమయ్యపేట దేవీ పీఠంలో శివ లింగాలకు ప్రత్యేక పూజచేస్తున్న పీఠాధిపతి బాలభాస్కరశర్మ



శ్రీకాకుళం కల్చరల్:విశాఖ–బీ కాలనీలోని షిరిడిసాయి ఆలయంలో రుద్రాభిషేకాలు



గార: అంపోలులో శివరాత్రి వేడుకల్లో కోలాటం ప్రదర్శన



ఎచ్చెర్ల క్యాంపస్: కొయిరాలలోని దుర్గామల్లేశ్వర స్వామి ఆలయం వద్ద క్యూలో ఉన్న భక్తులు



గార: అంపోలు అగస్త్యేశ్వర ఆలయం వద్ద అన్నదానం



శ్రీకాకుళం కల్చరల్: సంతోషిమాత అమ్మవారికి 58 రకాల మిఠాయిలతో నైవేద్యం



శ్రీకాకుళం కల్చరల్: కోటేశ్వరాలయం వద్ద క్యూలైన్లలో భక్తులు



శ్రీకాకుళం రూరల్: కళ్లేపల్లిలో గౌరిసమేత మణినాగేశ్వర ఆలయం వద్ద భక్తజనం



ఉమారుద్ర కోటేశ్వరాలయంలో భక్తులకు ప్రసాదం అందజేస్తున్న అర్చకులు



శ్రీకాకుళం కల్చరల్: బలగ అయ్యప్ప ఆలయంలో పూజలందుకుంటున్న శివయ్య



అరసవల్లి: ఆదిత్యుని సన్నిధిలో రామలింగేశ్వరునికి అభిషేకాలు



శ్రీకాకుళం కల్చరల్: భీమేశ్వరాలయంలోని ధ్వజ స్తంభం వద్ద భక్తుల పూజలు



గార: జొన్నలపాడు కాలనీ రామమందిరంలో భజన చేస్తున్న భక్తులు

ఘనంగా మహిళా దినోత్సవం



శ్రీకాకుళం న్యూకాలనీ: సత్కారం అందుకున్న మహిళా ఉపాధ్యాయులు



శ్రీకాకుళం: జిల్లా ఉపాధి కల్పనాధికారి సుధారాణిని సత్కరిస్తున్న స్కూల్ ప్రతినిధులు



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: మహిళా దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న శోభారాణి



జి.సిగడాం: మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద వివేకానంద ఆవరణంలో శుక్రవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. న్యాయవ్యాది సుధారాణి పాల్గొని స్వాగత ఉపన్యాసం చేశారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభావంతులైన 50 మంది మహిళలకు, జాతీయ స్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన 40 మంది బాలికలకు స్త్రీ శక్తి పురస్కారంతో సత్కరించారు. సంస్థ డైరెక్టర్ ప్రసాదరావు, సంస్థ సిబ్బంది, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

జి.సిగడాం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల సత్యవతి ఆధ్వర్యంలో నాగులవలస పంచాయతీ కార్యదర్శి రౌతు చైతన్యకుమారి, వెలగాడ సీఎఫ్ చదువుల కల్యాణి, వెంకయ్యపేట సీఎఫ్ యగాటి రమణమ్మను సత్కరించారు. ఎంపీడీఓ వె.వెంకన్నబాబు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల వెలుగు కార్యాలయం వద్ద అ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. వెలుగు ఏసీ రవికుమార్, ఏపీఎం రామ్మూర్తి, సీసీలు, వీఓఏలు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నగరంలోని ఓ ప్రైవేటు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవల్లిక, నృత్య దర్శకురాలు డాక్టర్ నీరజా సుబ్రహ్మణ్యం, బెహరా మనోవికాస కేంద్రం శ్యామలాకుమారి తదితరులను హర్షవల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు కరణం శోభారాణి, వ్యవస్థాపక అధ్యక్షులు హారికా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: బ్యాంకర్స్ కాలనీలో ఉన్న విశాఖ స్కూల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సుదీర్ఘంగా స్కూల్లో సేవలు అందిస్తున్న జి.రోజారాణి, పి.సునీత, ఆర్.పార్వతి, వై.భాగ్యలక్ష్మి, సిబ్బందిని సత్కరించారు. హెచ్ఎం పి.రామారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం: పి.ఎన్.కాలనీలోని శ్రీసాయి విద్యామందిర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.సుధారాణి, విద్యార్థుల మాతృమూర్తులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బూరగాపు లక్ష్మణరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: స్త్రీ శక్తి పురస్కారాలతో మహిళలు, క్రీడాకారులు



ఎచ్చెర్ల: మాట్లాడుతున్న ఏసీ రవికుమార్

దరఖాస్తుల ఆహ్వానం

ఎచ్చెర్ల క్యాంపస్: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఎంపురం ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతిలో ప్రవేశాలతోపాటు, ఖాళీ సీట్లు ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల్లో భర్తీ జరుగుతుందన్నారు. ప్రవేశాలకు సంబంధించి ఏపీఆర్ఎస్ సీఏటీ –2024 సెట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో ప్రవేశాలతోపాటు రాష్ట్రంలో ఉన్న ఏడు జూనియర్ కళాశాలలు, ఒక డిగ్రీ కళాశాల పురుషులకు సంబంధించి సైతం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ, డీసీ– 2024 సెట్ రాయాల్సి ఉంటుందన్నారు. వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్://ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఐఎన్‌లో ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలు, పరీక్ష నిర్వహణ తీరు, సిలబస్ అంశాలు సైతం వెబ్‌సైట్‌లో ఉంటాయన్నారు. ఏపీఆర్ఎస్ సీఏటీ –2024 పరీక్ష ఏప్రిల్ 25వ తేదీన ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఏపీఆర్‌జేసీ డీసీ–2024 పరీక్ష సైతం అదే రోజు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు.

ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే



నృత్యాలతో ఆకట్టుకున్న చిన్నారులు

శ్రీకాకుళం న్యూకాలనీ: పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సిద్ధార్థ పాఠశాల కరస్పాండెంట్ ఎం.నరసింహమూర్తి ఆకాంక్షించారు. శుక్రవారం రాత్రి నగరంలోని ఏపీహెచ్‌బీకాలనీలో ఉన్న సిద్ధార్థ పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల అభినందన, టెన్త్‌క్లాస్ విద్యార్థుల ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. జేఈఈ–2024 మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ పెర్సంటైల్ సాధించిన మాతా ప్రవల్లిక, భమిడిపాటి స్వర్ణశ్రీ, అనన్యపాండే తదితర విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరావు, ఉపాధ్యాయులు ఎం.బాలసుబ్రహ్మణ్యం, సీతారాం, ఎ.విష్ణు, కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సేవా శిబిరాలకు స్పందన



కోటేశ్వరాలయ వద్ద ఆయుర్వేద వైద్య శిబిరం



కొన్నావీధిలో భక్తులకు ప్రసాదాల పంపిణీ



పాతశ్రీకాకుళంలో అన్నదానం ప్రారంభిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం కల్చరల్/శ్రీకాకుళం అర్బన్: మహా శివరాత్రి సందర్భంగా గుడివీధిలోని ఉమారుద్ర కోటేశ్వరాలయం వద్ద శుక్రవారం ఆయుష్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు ఆయుర్వేద మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయుష్ కమిషనర్ ఎస్.బి.రాజేంద్రకుమార్, ఆర్‌డీడీ డాక్టర్ వై.శేఖర్ ఆదేశాల మేరకు సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్ ఆధ్వర్యంలో కీళ్లవాతం, గ్యాస్ట్రిక్, శ్వాసకోశ వ్యాధులకు సంబంధించిన మందులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుంకరి కృష్ణ, వాకర్స్ ఎల్క్ట్ గవర్నర్ కొంక్యాన మురళీధర్, జె.చంద్రశేఖరరావు, యోగా శిక్షకులు గాయత్రి, పి.మురళీకృష్ణ, ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.

- కొన్నావీధి భీమేశ్వరాలయం వద్ద ఈవో మాధవి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఉచితంగా ప్రసాదాలను పంపిణీ చేశారు. జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.
- పాతశ్రీకాకుళంలోని పెద్దతల్లి ఆలయం వద్ద 10 వేల మందికి అన్నదానం నిర్వహించారు. వైఎస్ఆర్ సీపీ యువనేత ధర్మాన రామమనోహర్ నాయుడు ఈ కార్యక్రమం ప్రారంభించారు.